


వ్రాసిన వారు: Edward Hughes
వివరించిన వారు: M. Maillot; Lazarus
అనువాదము చేసినవారు: Paul Prabhakar P.
దత్తత చేసుకున్న వారు: M. Maillot; Sarah S.

కథ 44 నుండ 60

**www.M1914.org**

***Bible for Children,*** *PO Box 3, Winnipeg, MB R3C 2G1 Canada*

అనుమతి: ఈ కథను మీరు అమ్మనంత వరకు దీనిని ముద్రించుటకు మరియు అనుకరించుటకు హక్కు కలదు.

తెలుగు Telugu

అనేకమంది యూదా మతనాయకులు దేవునికంటే ధనమును ఎక్కువగా ప్రేమించారని యేసుకు తెలుసు.



1

దేవునిని కలిగిలేకుండా ధనమును కలిగియుండుట ఎంత వ్యర్థమో, ధనము పరలోకమును ఇవ్వలేదని చూపుటకు యేసు ఒక ధనవంతుడు పేదవాడిని గూర్చిన ఉపమానం చెప్పాడు.



2


ఒక ధనవంతుడు
ప్రతిదినము ఖరీదైన
బట్టలను వేసికొనుచు
సుఖముగా
జీవించేవాడు.
3


అతడు ప్రతిరోజు మంచి విందు భోజనమును తినేవాడు. తనకు
ఏదికావాలంటే దానిని కొని తినుటకు తనకు కావలిసినంత డబ్బు ఉంది.
4


అతని యింటి వాకిట కురుపులతో నిండిన లాజరు అనే ఒక దరిద్రుడు
ఉండేవాడు.
5


లాజరు ఒంటినిండా
కురుపులు ఉన్నాయి. బహశా
అతను మంచి భోజనము
చేయకపోవడం వలన అతనికి
రోగము వచ్చి ఉండవచ్చు.
6


ధనవంతుని
భోజనపు
బల్లనుండి పడు
రొట్టె ముక్కలతో
తన ఆకలిని
తీర్చుకొనాలను
కుంటున్నాడు.
7


కుక్కలు వచ్చి
అతనిపై దాడిచేసి
అతని కురుపులను
నాకాయి. ఆకలితో
అలమటించుచున్న
లాజరును ఎవరూ
పట్టించుకోలేదు.
8


ఒక దినాన్న లాజరు
చనిపోయాడు.
ఆకలి బాధలకు
తాళలేక
పట్టించుకొనేవారు
ఎవరూ లేక లాజరు
చనిపోయాడు.
9


లాజరు చనిపోగానే దేవదూతలు వచ్చి
లాజరును అబ్రాహాము వద్దకు తీసుకువెళ్ళారు.
దేవుడు లాజరును ఆదరించాడు.
10


ధనవంతుడు కూడా చనిపోయాడు.
అతని ధనము అతని ప్రాణాన్ని
కాపాడలేకపోయింది. ఎవరుకూడ
అతనిని మరణంనుండి
తప్పించలేకపోయారు.
11


ధనవంతుడు కూడా చనిపోయి పాతిపెట్టబడ్డాడు. అతని సమాధి
కార్యక్రమం గొప్పగా జరిగింది. అనేకమంది అతనిని పొగిడారు.
కాని అవేవికూడా ధనవంతునికి సహాయం చేయలేదు.
అతను ఇప్పుడు నరకములో ఉన్నాడు.
12


నరకములో ధనవంతుడు బాధపడుతూ అబ్రాహాముతో "తండ్రియైన
అబ్రాహామా, నాయందు కనికరముంచి తన వ్రేలికొనను నీటిలో ముంచి
నా నాలుకను చల్లార్చుటకు లాజరును పంపుము. నేను ఈ అగ్ని జ్వాలలలో
యాతన పడుచున్నానని
కేకలు వేసి చెప్పాడు."
13


"నీ జీవితకాలమంతయు
నీకిష్టమైనట్టు సుఖము
అనుభవించావు, లాజరు కష్టమును
అనుభవించాడు" అని అబ్రాహాము
ధనవంతునికి ప్రత్యుత్తరమిచ్చాడు.
14













ధనవంతుడు మరియు దరిద్రుడు

ఈ కథను మనము బైబిలులో

లూకా 16వ అధ్యాయము

అధ్యాయములలో చూడగలము

“నీ వాక్యములు వెల్లడి అగుటతోడనే వెలుగుకలుగును”
కీర్తనలు 119:130

దేవునికి తెలుసు మనము చెడుపనులు చేససిమున్నాము అని,
ఆయన వాటిని పాపము అని పిలుస్తాడు. పాపము వలన వచ్చు జీతము మరణము.

దేవుడు మనలను బహుగాప్రేమించి మనపాపములకు బదులుగా తన కుమారుడైన
యేసును సిలువపై మరణించుట కొరకును మరియు మన పాపముల కొరకు శిక్షను
భరించుటకును పంపబడెను. యేసే సజీవుడై పరలోకమునకు తిరిగి వెళ్ళెను. ఇప్పుడు
మన పాపమును దేవుడు క్షమించును.

నీపాపములనుంచి వెనుతిరగాలి అనుకుంటె, దేవునితో ఈలాగ్గున చెప్పుము: ప్రియమైన
దేవా, యేసు నా కొరకు మరణించి తిరిగి సజీవుడైనావని నేను నమ్ముచున్నాను. దయచేసి
నాజీవితములోనికి రమ్ము మరియు నాపాపములను క్షమించుము ఆ విదముగా నేను కొత్త
జీవితమును పొందెదను. మరియు సదాకాలము నీతో ఉండెదను నేనీ బిడ్డగా
జీవించుటకు సహాయము దయచేయుము దేవా. ఆమెన్. యోహాను 3:16

ప్రతీ రోజు బైబిల్ చదివి దేవునితో మాట్లాడుము!